ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 03.09.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్లోని చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు నిర్మించిన భారీ స్టీల్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం ప్రారంభిస్తారు.

2. కుట్టు మిషన్ల పథకం ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియను సెప్టెంబర్ 7లోపు పూర్తి చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.

3. హైదరాబాద్‌లో గంజాయి స్మగ్లర్ నీతూ భాయ్ నివాసంలో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేస్తున్నారు.

4. రాష్ట్రంలోని 15 జిల్లాల్లో ఈరోజు అక్కడక్కడ తేలికపాటి వర్షాలు పడతాయని వాతావరణ శాఖ పసుపురంగు హెచ్చరిక జారీ చేసింది.

**బ్రిడ్జ్**

హైదరాబాద్లోని చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు నిర్మించిన భారీ స్టీల్ ఫ్లై ఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ సాయంత్రం ప్రారంభించనున్నారు. జీహెచ్ఎంసీ ప్రతిష్టాత్మకంగా దాదాపు 620 కోట్ల రూపాయల వ్యయంతో, 3.32 కిలోమీటర్ల పొడవునా ఈ స్టీల్ బ్రిడ్జిని నిర్మించింది. నల్గొండ ఎక్స్ రోడ్స్ నుంచి ఒవైసీ జంక్షన్ వరకు సాగే ఈ వంతెన అందుబాటులోకి రావడంతో.. చంచల్‌గూడా , సైదాబాద్, ఐఎస్ సదన్ , చంపాపేట మార్గాల్లో వాహనదారులకు సుదీర్ఘకాలంగా ఎదురవుతున్న తీవ్ర ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

లభించనుంది. వంతెన ప్రారంభోత్సవం అనంతరం చంచల్‌గూడ కాలేజీ గ్రౌండ్‌స్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించనున్నారు

పిటిసి, హైదరాబాద్

**పొన్నం**

కుట్టు మిషన్ల పథకం ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియను సెప్టెంబర్ 7లోపు పూర్తి చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. మినిస్టర్ క్వార్టర్స్ లో నిర్వహించిన సమీక్షలో ఆయన ఈ మేరకు సూచనలు జారీ చేశారు. కుట్టు మిషన్ల కోసం ఇప్పటి వరకు 1 లక్షా 80 వేల 170 దరఖాస్తులు అందగా , సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని తెలిపారు. 327 బీసీ గురుకుల పాఠశాలల్లో 22కు మాత్రమే సొంత భవనాలు ఉన్న నేపథ్యంలో , మిగిలిన వాటికి స్థలాల గుర్తింపునకు ప్రత్యేక కమిటీ వేసినట్టు వెల్లడించారు. కళ్యాణ లక్ష్మి పథకంపై హైకోర్టు స్టే ఎత్తివేతతో పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు.

డెస్క్

**జూపల్లి**

ములుగు జిల్లా పాలంపేటలోని చారిత్రక 'గొల్లల గుడి'కి జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తింపు లభించడం పట్ల పర్యాటక , పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ చారిత్రక , సాంస్కృతిక వారసత్వ సంపదకు దక్కిన మరో అరుదైన గౌరవమని పేర్కొన్నారు. రామప్ప ఆలయ పరిసరాల్లోని చారిత్రక కట్టడాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని చారిత్రక, పురావస్తు, సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలను ప్రపంచ పర్యాటక పటంలో మరింతగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. 'గొల్లల గుడి 'కి లభించిన జాతీయ ప్రాధాన్య గుర్తింపు వల్ల ఈ ప్రాంతానికి పర్యాటకుల రాక పెరగడంతో పాటు తెలంగాణ

వారసత్వ వైభవాన్ని దేశ, విదేశీ పర్యాటకులకు మరింత విస్తృతంగా పరిచయం చేసే అవకాశం ఏర్పడుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

డెస్క్

**అంగన్ వాడీలు**

తెలంగాణ అంగన్వాడి చరిత్రలో 50 ఏళ్లలో తొలిసారి నెల మొదటి తేదీనే సిబ్బంది ఖాతాల్లో జీతాలు జమయ్యాయి. సెప్టెంబర్ ఒకటో తేదీనే వేతనాలు అందడంతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ఆనందం వ్యక్తం చేశారు. మహిళా , శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతోనే ఇది సాధ్యమైందని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. పలుచోట్ల వారి చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించి సిబ్బంది సంతోషం పంచుకున్నారు.

డెస్క్

**అజార్**

'ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ' కింద రంగారెడ్డి జిల్లాలో 278 మంది మైనారిటీ వితంతు మహిళలకు 50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించినట్టు మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ తెలిపారు. అదేవిధంగా 'తుర్క కాశా పునరావాసం' పథకం కింద 13 మంది తుర్క కాశా ముస్లిం కమ్యూనిటీ సభ్యులకు 60 వేల రూపాయల విలువైన జనరేటర్లు, టూల్ కిట్లు అందజేశారు.

డెస్క్

**కేటీఆర్**

హైదరాబాద్‌లో అత్యాచారం , హత్యకు గురైన భద్రాద్రి జిల్లా యువతి కుటుంబానికి అండగా ఉంటామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాన్ని ఫోన్ ద్వారా పరామర్శించిన కేటీఆర్ , తన సూచనల మేరకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం కుటుంబాన్ని కలిసి ఓదార్చినట్టు

తెలిపారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు కోరగా , ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి న్యాయం జరిగేలా కృషి చేస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు. కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు.

డెస్క్

**పొన్నం**

హైదరాబాద్ సచివాలయంలో రోడ్లు , భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు ఆర్అండ్‌బీ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు, ప్రతిపాదించిన నూతన రోడ్లకు నిధుల మంజూరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేకించి సిద్దిపేట , ఎల్కతుర్తి జాతీయ రహదారి పరిధిలోని పెండింగ్ కల్వర్టుల నిర్మాణం , మిట్టపల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే కరీంనగర్–ఎల్కతుర్తి, ఎల్కతుర్తి–హనుమకొండ రహదారి పనులను వేగవంతం చేయాలని కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

డెస్క్

**సోదాలు**

హైదరాబాద్‌లో గంజాయి స్మగ్లర్ నీతూ భాయ్ నివాసంలో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఈరోజు ఉదయం నుంచి మొత్తం ఎనిమిది చోట్ల ఏకకాలంలో ఆకస్మిక సోదాలు చేపట్టారు. గతంలో ఎక్సైజ్ శాఖ నమోదు చేసిన కేసుల ఆధారంగా ఈడీ అధికారులు మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు వేగవంతం చేశారు. గంజాయి అక్రమ విక్రయాల ద్వారా నీతూ భాయ్ కోట్లాది రూపాయలు సమకూర్చుకుని , ఆ సొమ్మును హవాలా మార్గంలో మళ్లించినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.

పిటిసి, హైదరాబాద్

**సుభాష్**

అయోధ్య ఆలయ నిర్వహణలో వృత్తిపరమైన నైపుణ్యం , క్రమశిక్షణ, మెరుగైన పరిపాలనా సామర్థ్యాన్ని తీసుకురాగల నిర్ణయంగా పేర్కొంటూ , మాజీ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రాను ఆలయ ప్రధాన కార్యనిర్వహణాధికారి గా నియమించడాన్ని తెలంగాణ బీజేపీ స్వాగతించింది.
హిందువుల మతపరమైన మనోభావాలను పదేపదే విస్మరించిన పార్టీలు, ఇప్పుడు అయోధ్య ఆలయ వ్యవహారాలను నిర్వహించడానికి అత్యంత అనుభవజ్ఞుడైన మాజీ సైనికాధికారి నియామకాన్ని వ్యతిరేకించడం విడ్డూరంగా ఉందని తెలంగాణ బీజేపీ ప్రధాన అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌ఛార్జ్ ఎన్.వి. సుభాష్ అన్నారు.

పీఎన్

**హనుమంతరావు**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని దేవాదాయ శాఖ ఇన్ చార్జి ప్రిన్సిపల్ సెక్రటరీ , కమిషనర్ హనుమంత రావు తెలిపారు, ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు , ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ తో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ...

బైట్ - హనుమంతరావు

పిటిసి, సిరిసిల్ల

**వాతావరణం**

రాష్ట్రంలోని ఆదిలాబాద్ , హన్మకొండ, జయశంకర్ భూపాలపల్లి , జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల , సిద్దిపేట, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడ ఈరోజు తేలికపాటి వర్షాలు పడతాయని వాతావరణ శాఖ పసుపురంగు హెచ్చరిక జారీ చేసింది.

పీఎన్

**సమీక్ష**

ఎల్లుండి నల్గొండ జిల్లా, నకిరేకల్ లో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.

పిటిసి, నల్గొండ

**బంద్**

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని రేపు గొర్రెలు , మేకలు, పశువుల కబేళాలతో పాటు మాంసం , బీఫ్ దుకాణాలను మూసివేయాలని జీహెచ్ఎంసీ ఆదేశాలు జారీ చేసింది.

డెస్క్

**ఎస్ఐఆర్**

ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ'ను ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఈనెల 5 , 6, 12, 13 తేదీల్లో నిర్వహించనున్నట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

పిటిసి, సిరిసిల్ల

**పోస్టర్**

గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు.

పిటిసి, నిర్మల్